ప్రజాశక్తి

శనివారం 16 సెప్టెంబర్ 2023 | 5

పార్వతీపురం మన్యం



ఉద్యోగుల స్పందనకు 12 అర్జీలు

ప్రజాశక్తి - పార్వతీపురం

ఉద్యోగుల స్పందనకు వచ్చే వినతులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఉద్యోగులు వివిధ అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జీతభత్యాలు, ఇంక్రిమెంట్లు, బదిలీలు, పదోన్నతులపై, తదితర సమస్యలపై అర్జీలు అందజేశారు. ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 12 దరఖాస్తులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ జె.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి తోడ్పాటునివ్వాలి

- ప్రతి కుటుంబానికీ వైద్యం అందించడమే లక్ష్యం
- మెడికల్ కళాశాల ప్రారంభోత్సవంలో సిఎం జగన్



వైద్య కళాశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిఎం జగన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

గొప్ప వైద్యులుగా గుర్తింపు పొంది, సమాజానికి అంకిత భావంతో సేవలందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అకాంక్షించారు. ప్రతి కుటుంబానికీ వైద్యసేవలందిచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. విజయనగరం మెడికల్ కళాశాలను ప్రత్యక్షంగాను, మచిలీపట్నం, రాజమండ్రి, ఏలూరు, నంద్యాల మెడికల్ కళాశాలలను వర్చువల్ పద్ధతిలోనూ శుక్రవారం ఆయన ప్రారంభించారు. తొలుత కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు. అనంతరం లెక్చర్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో సిఎం మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేస్తున్న ప్రభుత్వం మనదేనని అన్నారు. నెలకు రెండుసార్లు గ్రామాలకు పిహెచ్‌సి వైద్యులు వెళ్తారని, తద్వారా రానున్న 6 నెలల్లో పేదలకు మంచి వైద్యం అందించి ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తామని తెలిపారు. గ్రామాల్లో 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటు చేశామని, వాటి ద్వారా 12 రకాల వైద్య సేవలు, 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులతో సొంత ఊళ్లలోనే ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జిఎంపి, డబ్ల్యుహెచ్‌ఒ ప్రమాణాలు కలిగిన మందులు ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. తొలుత కలెక్టర్ నాగలక్ష్మి ప్రారంభోపన్యాసం చేశారు. వైద్య కళాశాలతో జిల్లా వాసులకు మరింతగా మెరుగైన వైద్యం అందడంతో పాటు విద్యార్థులకు రాష్ట్రంలో మొత్తం 2550 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని, దీనితో మరింత మంది పేద విద్యార్థులకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ డిసెంబర్ నాటికి మొత్తం భవనాలు పూర్తవుతాయని తెలిపారు. 22 డిపార్ట్మెంట్లలో 174 పోస్టులు కూడా మంజూరయ్యాయని అన్నారు.



ప్రయోగశాలలను పరిశీలిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రయోగశాలలను ఆసక్తిగా తిలకించిన సిఎం

ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన వివిధ ప్రయోగశాలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి తిలకించారు. ప్రొఫెసర్లు చెప్పిన విషయాలను విని, సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వైద్య కళాశాలలకు సంబంధించిన వివరాలను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విటి కృష్ణబాబు, ఎపిఎంఎస్‌ఐడిసి ఎమ్‌డి మురళీధరరెడ్డి సిఎంకు వివరించారు. అనంతరం సిఎం స్కిల్ ల్యాబ్‌ను సందర్శించారు. వివిధ వైద్య పరమైన అంశాలను ప్రొఫెసర్లు సిఎంకు ప్రయోగాత్మకంగా వివరించారు. సిఎం వెంట డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డిఎస్‌యుఎల్ నర్సింహం, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అప్పలనాయుడు ఉన్నారు.

సిఎంకు ఘన స్వాగతం

జిల్లాకు వచ్చిన సిఎం జగన్‌కు ఘన స్వాగతం లభించింది. సిఎం జగన్ తాడేపల్లి నుంచి విశాఖ వరకు విమానంలోను, విశాఖ నుంచి విజయనగరం జెఎన్‌టియు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ హెలీక్యాప్టర్‌లోనూ చేరుకున్నారు. కలెక్టర్ నాగలక్ష్మి , ఎస్‌పి దీపికా, డిప్యూటీ సిఎం పీడిక రాజన్న దొర, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. కొంతమంది నేతలు దుశ్శాలువలతో సత్కరించారు. స్వాగతం పలికిన వారిలో ఎమ్మెల్సీలు సురేష్ బాబు, ఇందుకూరి రఘురాజు, పాలవలస విక్రాంత్, వరుదు కల్యాణి, ఎమ్మెల్యేలు కడుబండి శ్రీనివాసు, బొత్స అప్పలనరసయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, సంబంగి చిన వెంకట అప్పలనాయుడు, కంబాల జోగులు, పుష్ప శ్రీవాణి, అలజంగి జోగారావు, కళావతి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, ఎస్టీ కమిషన్ చైర్మన్ డివిజి. శంకరరావు, అవనాపు భావన, విక్రమ్, డిసిసిబి చైర్మన్ చిన రామునాయుడు, జిల్లా అధికారులు ఉన్నారు.

అనారోగ్య బాధితులకు రూ.4 లక్షల ఆర్థిక సాయం

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి శుక్రవారం విజయనగరం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న బాధితులు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. దారిద్ర్య రేఖకు దిగువ కుటుంబాలకు చెందిన వారమని వైద్యానికి, చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం కావాలని విన్నవించుకున్నారు. ఆయన బాధితుల సమస్యలను ఓపికగా విని వారితో కాసేపు మాట్లాడారు. వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేశారు. బాధితుల్లో ఒకరు ముఖ్యమంత్రిని చూడగానే బోరున విలపించగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి బాధితుడి భుజంపై చేయి వేసి ఓదార్చారు. మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైద్య కళాశాల ప్రారంభోత్సవం అనంతరం తిరుగు పయణంలో హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రిని గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న పూసపాటిరేగ గ్రామానికి చెందిన చిన్నారి తోంపల లేఖన, గంట్యాడ మండలం కొర్లాం గ్రామానికి చెందిన బోన్‌మేరో వ్యాధిగ్రస్థుడైన దూరి భానుప్రసాద్, శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం దేరశం గ్రామానికి చెందిన పోలియో వ్యాధిగ్రస్థుడు పిల్లా శంకర రావు, అనుకోని ప్రమాదంతో వీల్ చైర్ కు పరిమితమైన సి. శిగడాం మండలం నిద్దాం గ్రామానికి చెందిన చౌదరి గణేశ్ కలిశారు. సహాయాన్ని అభ్యర్థించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున నలుగురికీ రూ.4 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని ఆదేశించారు.

దీంతో తక్షణమే ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్ర కృషి చేశారు. కలెక్టరేట్ ఎఒకు ఫోన్ చేసి నిమిషాల వ్యవధిలో చెక్కులు సిద్ధం చేయించి హెలిప్యాడ్ వద్దకు రప్పించారు. అక్కడికక్కడే ఆమె సంతకాలు చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించేందుకు ప్రయత్నించగా... నీ చేతుల మీదుగానే ఇచ్చేయ్ తల్లి అని ముఖ్యమంత్రి చిరునవ్వుతో చెప్పారు. దీంతో బాధితులకు చెక్కులను అందజేశారు.



బాధితులతో మాట్లాడుతున్న సిఎం జగన్



విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఇంజినీరింగ్ అధికారులు

విశ్వేశ్వరయ్య వారసులుగా గర్వించాలి

ఇంజినీర్స్‌డేలో కలెక్టర్ నిశాంత్‌కుమార్

ప్రజాశక్తి - కలెక్టరేట్

ఇంజినీర్లు విశ్వేశ్వరయ్య వారసులుగా గర్వించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజినీర్స్ దినోత్సవం స్థానిక పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య దేశానికి ఎనలేని సేవలు అందించారని, తుంగభద్ర, కృష్ణారాజ సాగరం వంటి ఎన్నో చారిత్రాత్మక కట్టడాలు సాక్ష్యంగా నిలిచాయన్నారు. పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కష్ణాజి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర గణనీయమైనదన్నారు. విశ్రాంత పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎం.వి.ఆర్ వెంకట రావు మాట్లాడుతూ సమాజ స్థిరత్వానికి ఇంజినీర్లు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో చేపడుతున్న కార్యక్రమాల ప్రయోజనాలపై స్పష్టమైన భాగస్వామ్యం ఉండాలని, అప్పుడే విశ్వేశ్వరయ్యకు అసలైన వారసులం కాగలమని అన్నారు. సుస్థిర అభివృద్ధికి అంకితం కావాలని, సమాజాన్ని ప్రేమించాలని, సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రాధాన్యతా భవనాల నిర్మాణంలో బాగా పనిచేసిన ఇంజినీరింగు సహాయకులకు జ్ఞాపికలతో బహూకరించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ బగాది జగన్నాథరావు, జిల్లా పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీరింగ్ అధికారి మల్లిఖార్జున, జిల్లా ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఒ. ప్రభాకర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారి జె శాంతీశ్వర రావు, ఇంజినీర్ల సంఘం అధ్యక్షులు పి.లక్ష్మణ రావు,.గంటా చంద్రమౌళి, డిఇలు లక్ష్మణరావు, రత్నకుమార్, లోకనాథం, వైద్యులు పి.అప్పారావు, ఎమ్.మధు, వి.సి.హెచ్.నాయక్, పి.వి.జ్యోతి, జిల్లా అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

105 మంది రక్తదానం

ఇంజినీర్స్ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పంచాయితీ రాజ్ కార్యాలయ ఆవరణలో ఇంజనీర్ల ఆధ్వర్యాన నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 105 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే రక్తదానం మిన్న అని అన్నారు. సామాజిక సేవా భావంతో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకురావాలని కోరారు. యువత స్ఫూర్తిగా తీసుకొని ప్రజల్లో రక్తదానంపై చైతన్యం తీసుకురావాలన్నారు. మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించి జిల్లాలో రక్త నిల్వలు పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. పంచాయతీరాజ్, సమాచార పౌర సంబంధాల శాఖ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అభినందించి, జ్ఞాపికలను బహూకరించారు.



రక్తదాతకు మెమొంటో ఇచ్చి అభినందిస్తున్న ఎమ్మెల్యే జోగారావు, ఇంజినీరింగ్ అధికారులు

జాబ్‌మేళాలో 28 మంది ఎంపిక

ప్రజాశక్తి - కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి స్థానిక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీ ఆవరణంలో మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాకు పలు కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. శుక్రవారం జరిగిన జాబ్‌మేళాకు సుమారు 57 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా, అందులో 28 మంది ఎంపికైనట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు. సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ జె.రామారావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఇది రెండోసారని, ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో మరిన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికుమార్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాల న్నారు. కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

త్వరితగతిన పరిష్కారమే ధ్యేయం : జెసి

ప్రజాశక్తి - బలిజిపేట

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సమర్పించిన అర్జీలకు త్వరితగిన పరిష్కారమే ధ్యేయమని జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు అన్నారు. మండల స్థాయి సమస్యలు మండలంలోనే పరిష్కారం కావాలనే లక్ష్యంతో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. జిల్లా అధికారులంతా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో మండలాల్లో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. మండల ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వినతులు సమర్పించారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 57 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు కాపునేస్తం ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పార్వతీపురం

కాపు నేస్తం ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.గడ్డెమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కాపు నేస్తం పథకం కింద 1520 మంది ఆర్థిక సహాయం పొందుతారని ఆమె పేర్కొన్నారు. కాపు నేస్తం కింద ఏడాదికి రూ.15 వేలను ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.



కొండ చీపుర్లు మార్కెట్‌ను పరిశీలిస్తున్న నాబార్డు అధికారులు

రైతు ఉత్పత్తిదారుల కంపెనీతో మార్కెటింగ్

ప్రజాశక్తి - సీతంపేట

రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు ఏర్పాటైతే మార్కెటింగ్, వస్తువు విలువ ఆధారిత అభివృద్ధి జరుగుతుందని నాబార్డ్ జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ (డిడిఎం) టి.నాగార్జున అన్నారు. మండలంలోని గజ్జలి నౌగడ, పొల్ల గ్రామాల్లో ఆర్ట్స్ సంస్థ నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల కంపెనీలను శుక్రవారం పరిశీలించారు. సీతంపేట నాబార్డ్ నుంచి ట్రైనీ టీం సభ్యులు కె వినయ్, అక్షయ్ వర్ధన్, ప్రెగ్నల్ గుల్వని రైతు ఉత్పత్తిదారులు నిర్వహించిన కార్యక్రమాలు పరిశీంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు ప్రస్తుత పరిస్థితి కాలంలో ఎంతో అవసరం ఉందని, సమిష్టిగా మార్కెటింగ్ విలువ ఆధారిత శిక్షణ ద్వారా అభివృద్ధి చేయాలని తెలిపారు. అనంతరం కలెక్షన్ సెంటర్లో కొండచీపుర్లు, జీడి, పసుపు, పైనాపిల్‌తో జాము వస్తువు విలువదారిత గురించి, అలాగే నిర్వహణ ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు మాట్లాడుతూ భవిష్యత్తులో రైతు ఉత్పత్తి కంపెనీ ఏర్పాటు చేయడం మార్కెటింగ్ ప్రాసెసింగ్ యూనిట్లు.రైతులకు శిక్షణ ఇవ్వడం ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకునే సేంద్రియ వ్యవసాయ పద్ధతిగా సమీకృత వ్యవసాయ విధానం ద్వారా అభివృద్ధి చేయాలని అన్నారు. రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో శిక్షణా కార్యక్రమాలు ఇప్పించి మరింత ముందుకు తీసుకొని రావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మేకవలో వెదురుతో బొమ్మలు తయారీ కేంద్రం వద్ద రైతులతో సమావేశమయ్యారు. అలాగే మండలో వాటర్ షెడ్ ద్వారా ఏర్పాటైన చెరువుల్లో చేపల పంపకాన్ని గట్లుపై కూరగాయలు సాగు పైన రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ డైరెక్టర్లు, ఆర్ట్స్ కోఆర్డినేటర్ అనూప్, సిఇఒ బి.శంకర్రావు, రైతులు పాల్గొన్నారు

జనసేన, టిడిపి పొత్తుతో వైసిపి చిత్తు

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

జనసేన, టిడిపి పొత్తుతో రాష్ట్రంలో వైసిపి చిత్తు చిత్తవుతుందని ఆ పార్టీల నాయకులు అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసన దీక్షలు శుక్రవారం స్థానిక మెయిన్ రోడ్డులో కొనసాగాయి. జనసేన నాయకులు దీక్షా శిబిరం వద్దకు వెళ్లి మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వైసిపి పాలనపై విసిగి వేసారి పోయారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జనసేన టిడిపి పొత్తు... వైసిపిని చిత్తుచిత్తుగా ఓడిస్తుందన్నారు. కొందరు వైసిపి నాయకులు, మంత్రులు నోరు పారేసుకుంటున్నారని,నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. వైసిపి నాయకులకు, మంత్రులకు జనసేన, టిడిపి కలవడంతో వారికి నిద్ర పట్టడం లేదని, గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జి.రవికుమార్, కౌన్సిలర్లు తాతపూడి వెంకట్రావు, బడే గౌరీ నాయుడు, కోలా సరితా, మధుసూదన్ రావు, నాయకులు కోల వెంకట్రావు, జగన్, రవికుమార్, పాలకొండ రాజశేఖర్, శంకర్రావు, జనసేన నాయకులు వంగల దాలి నాయుడు, అన్నాబత్తుల దుర్గాప్రసాద్, పైల శ్రీనివాసరావు, పసుపురెడ్డి ప్రసాద్ తదితరులు విలేకరులతో పాల్గొన్నారు. **పాచిపెంట :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్‌పి భంజ్‌దేవ్ అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పాచిపెంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మంచాల పారమ్మ, సర్పంచ్ పాచిపెంట సంతోషి, గొర్ల సత్యం, కొత్తల పోలినాయుడు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

టిడిపి యువనేత వీరేష్ చంద్ర దేవ్ ప్రత్యేక పూజలు


కురుపాం : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండి జైలు నుండి విడుదల కావాలని కురుపాం నియోజకవర్గ టిడిపి యువ నేత వైరచర్ల వీరేశ్ చంద్రదేవ్ స్థానిక పైడిమారమ్మ తల్లికి 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు .కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **బలిజిపేట :** నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చాలా అప్రజా స్వామికి మని, ఆయన్ను విడుదల చేసేంత వరకు పోరాటం ఆగేది లేదని పార్వతీపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బోనెల విజయ చంద్ర అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పెంకి వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా బలిజిపేటలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ రిలే నిరా దీక్షకు అధిక సంఖ్యలో మహిళలు, టిడిపి కార్యకర్తలు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పెంకి పార్వతి, టిడిపి సీనియర్ నాయకులు పెంకి రామ్మోహనరావు, గొట్టాపు వెంకటనాయుడు, బర్నాల సీతారాం, ఎం.అప్పారావు, జి.సింహాచలం, వి.సింహాచలం కె.సింహాచలం, తిరుపతిరావు, ఎం.సూర్యనారాయణ, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు ఎస్.రాంబాబు, గుల్ల బాబ్జీ, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **సీతంపేట :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ సీతంపేటలో టిడిపి నాయకులు బిడ్డిక దమయంతినాయుడు స్వగృహం వద్ద రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో సీనియర్ నేతలు పాలకొండ నియోజకవర్గం నాయకులు పడాల భూదేవి, మాజీ జెడ్‌పిటిసి సామంతుల దామోదరరావు, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ ఖండాపు వెంకటరమణ, మాజీ ఎంపిపి సుమంత్‌నాయుడు, నియోజకవర్గ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పార్వతీపురంలో దీక్ష చేస్తున్న టిడిపి నాయకులు

గరుగుబిల్లి : టిడిపి మండల కన్వీనర్ అక్కేన మధుసూదనరావు ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షల్లో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, కురుపాం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **మక్కువ:** మండలంలోని ఎ.వెంకంపేటలో టిడిపి శ్రేణులు నిరసన తెలిపారు. తక్షణమే చంద్రబాబు నాయుడుపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, వెంటనే ఆయన్ను విడుదల చేయాలని టిడిపి మండల మాజీ అధ్యక్షులు పెంట తిరుపతిరావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







పాచిపెంట, గరుగుబిల్లిలో దీక్షల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆర్‌పి భంజ్‌దేవ్, కురుపాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి జగదీశ్వరి; కురుపాంలో పూజలు చేస్తున్న టిడిపి నాయకులు వీరేశ్ చంద్రదేవ్

సిఎంను కలిసిన జిసిసి చైర్‌పర్సన్

ప్రజాశక్తి - సాలూరు

విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి వచ్చిన సిఎం జగన్ మోహన్‌రెడ్డిని శుక్రవారం జిసిసి చైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతిరాణి, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి కలిశారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఏదో ఒక ఎస్టీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గాని, అరకు ఎంపిగా గాని పోటీ చేయాలని స్వాతిరాణి భావిస్తున్నారు.



సిఎం జగన్‌కు బొకేను అందజేస్తున్న జిసిసి చైర్‌పర్సన్ స్వాతిరాణి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ ప్రసాద్

సబ్‌కలెక్టర్‌కు ఎన్‌జిఒ నాయకుల సన్మానం

ప్రజాశక్తి - పాలకొండ

పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్‌కమర్ బెట్టిలి సబ్ కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా ఎన్జీవో నాయకులు ఆయన్ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఎన్జీవో గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్పనాథం, అధ్యక్షులు రంగాచారి, కార్యదర్శి పి ఈశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కమల్ సేవలను కొనియాడారు. సబ్ కలెక్టర్‌గా మొట్టమొదటిగా వచ్చి ఉద్యోగులందర్నీ కలుపుకొని మంచిన పాలనను అందించారన్నారు.

17న పౌరాణిక పద్య నాటక పోటీలు

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

ఈనెల 17 ఆదివారం స్థానిక లయన్స్ కల్యాణమండపంలో పౌరాణిక పద్య నాటక పోటీలు జరగనున్నట్లు ఉత్తరాంధ్ర కళాకారుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు బడే శ్రీరాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ పౌరాణిక నటుడు ఎద్ద గోపాలరావును కెజి నవరత్న పూజిత వెండి కిరీటంతో కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా సన్మానిస్తున్నట్లు తెలిపారు.

20న వాహనాలు వేలం

ప్రజాశక్తి - గరుగుబిల్లి

మండలంలో ఈనెల 20న నాటు సారాతో పట్టుబడ్డ వాహనాలను వేలం వేయడానికి అధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు ఎస్సై ఎం.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొని అధికారులు నిర్ణయించిన ధరకు మించి ఎవరైతే ఎక్కువగా ఎవరు పాడుకుంటారో వారికి వాహనం అప్పజెబుతామన్నారు.



నియోజకవర్గ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

నియోజకవర్గస్థాయి ఆటల పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్‌కు క్రీడాకారుల ఎంపిక మండలంలోని పెదబొండపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగినట్లు హెచ్‌ఎం వి.గౌరి తెలిపారు. ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, త్రోబాల్, యోగా వంటి క్రీడాంశాలలో ఎంపిక నిర్వహించినట్టు తెలిపారు. ఈ ఎంపికల్ని స్కూల్ గేమ్స్ కార్యదర్శి డిటి గాంధీ, జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎం.వాసుదేవరావు నాయుడు ఆధ్వర్యంలో జరిగినట్లు ఆమె తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగనున్న జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ షణ్ముఖరావు


గురుకుల కళాశాలను సందర్శించిన ఎస్ఐ

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని భద్రగిరి ఎపి ఆర్ ఎస్ కళా శాలను ఎల్విన్‌పేట ఎస్ఐ షణ్ముఖరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడరు. బాగా చదువు కోవాలని సూచించారు. ప్రత్యేక తరగతులు చేపట్టి మద్యపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు తయారుచేసిన ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ యుగంధర్ ఉన్నారు.

డాక్టర్ శేషగిరిరావు మృతి

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్



స్థానిక జిల్లా ఆసుపత్రిలో ఎనిస్తీషియన్‌గా ఎక్కువ కాలం పని చేసి డాక్టర్ పి.శేషగిరి శుక్రవారం మృతి చెందారు. గుండెకు సంబంధించిన సమస్యలతో బాధపడుతూ విశాఖపట్నంలో వైద్యం పొందుతూ శుక్రవారం తిరిగి ఇంటికి చేరుకుంటున్న సమయంలో రైల్లోనే ఆయన మృతి చెందారు. ఆయన మరణం పట్ల పట్టణంలోని అన్ని వర్గాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. గుత్తావిల్లి పిహెచ్‌సి వైద్యునిగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన ఆయన స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మత్తు డాక్టర్ గా ఎనలేని సేవలందించారని, ఆయన మరణం తీరని లోటుని ఆసుపత్రి సూపరింటెండెంట్ వాగ్దేవి, నేత్ర వైద్యులు యాళ్ల వివేక్, పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహన్ సంతాపం తెలిపారు.

ఫాగింగ్ మిషన్ పంపిణీ

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని పలు పంచాయతీలకు ఫాగింగ్ మిషన్లను ఎంపిపి బి.ఆదినారాయణ, వైసిపి నాయకులు ఎస్.రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యదర్శులు గ్రామాల్లో దోమల నివారించడానికి ఈ ఫాగింగ్ మిషన్లు ఉపయోగించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కొండపల్లి సత్యం, కార్యదర్శులు పాపారావు, సుదర్శన్ రావు. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ వైద్యమే జెఎఎస్ లక్ష్యం


ప్రజాశక్తి - బలిజిపేట

ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడానికి ప్రజలందరికీ ఇంటి వద్దే వైద్య పరీక్షలు, ఉచిత వైద్య సలహాలు, మందులు అందించి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ఉద్దేశ్యమని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమంలో భాగంగా చిలకలపల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సిబ్బందికి పలు సూచనలు చేశారు. వీటికి సంబంధించి వైద్య శిబిరాలు ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతాయని ఆయన అన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు మాట్లాడుతూ సర్వేలో గుర్తించిన ఆరోగ్య వివరాలు జెఎఎస్ యాప్‌లో నమోదు చేయాలని, ఆరోగ్యశ్రీ యాప్‌పై అవగాహన కల్పించి డౌన్లోడ్ చేయించాలని సూచింఆరు. స్థానిక జెడ్ పిటిసి అలజంగి రవికుమార్, సర్పంచ్ అలజంగి సుందరరావు మాట్లాడుతూ అందరూ సమన్వయంతో కృషి చేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ డి.కిరణ్మయి, పంచాయతీ సెక్రటరీ ఎ.రామకష్ణ , ఆరోగ్య కార్యాలయ డెమో యోగీశ్వర రెడ్డి, సిహెచ్‌ఒ ఎస్ వి. రమణ,వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

సాలూరు: రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల్ని తెలుసుకుని పరిష్కరించడానికే జగనన్న ఆరోగ్య రక్ష చేపట్టినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ చెప్పారు. శుక్రవారం స్థానిక నాయుడు వీధి సచివాలయం లో జగనన్న ఆరోగ్య రక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. ఇంటింటికీ వైద్య సిబ్బంది వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకుంటారని చెప్పారు. ఆరోగ్య సమస్యల్ని బట్టి చికిత్స కోసం సూచనలు చేస్తారని చెప్పారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ శివకుమార్, వైస్ చైర్మన్ లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు కౌన్సిలర్లు గిరిరఘు, రాపాక మాధవరావు, పప్పల లక్ష్మణరావు, ఇంఛార్జి కమిషనర్ సూరి నాయుడు పాల్గొన్నారు. **సీతానగరం:** జగనన్న ఆరోగ్య సురక్షపై అందరికీ అవగాహన ఉండాలని ఎంపిడిఒ ఎంఎస్ఎల్ ఎన్ ప్రసాద్ అన్నారు. మండలంలోని అంటిపేట గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష అవగాహన సదస్సును నిర్వహించారు. ఈనెల 30 నుంచి ప్రారంభమయ్యే ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వాలంటీర్లు, వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ ఎంవి రమణ, గృహ సారథులు, మాజీ జెడ్‌పిటిసి అంబటి కృష్ణంనాయుడు, ఎంపిటిసి సేనపతి నిర్మల, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.తిరుపతిరావు, సర్పంచులు, గృహసారథులు, వాలంటీర్లు, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పాలకొండ రూరల్:** లుంబూరు గ్రామ పంచాయితీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. గడప గడపకు వెళ్లి కుటుంబ ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి, యాప్‌లో డేటా ఎంట్రీ చేయిస్తున్న ఎంపిడిఒ జె.ఉమా మహేశ్వరి, సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇంఛార్జి పంచాయతీ సెక్రటరీ సింహాచలం, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్స్ పాల్గొన్నారు. **గుమ్మలక్ష్మీపురం :** మండలంలోని ఎల్విన్ పేట పంచాయతీ జగనన్న సురక్ష కార్యక్రమంపై సర్పంచి ఆర్ చైతన్య స్రవంతి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎల్విన్ పేట సచివాలయం 1, 2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వచ్చేనెల 16న మెడికల్ సర్వే ప్రారంభమవుతుందని, 31న ఎల్విన్ పేట సచివాలయం 1 లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఉన్నారు. మండలంలోని పి ఆమిటీ పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం పై ఏపీడి సత్యం నాయుడు ప్రచారం నిర్వహించారు. జగనన్న సురక్ష ప్రాముఖ్యత, మెడికల్ క్యాంపులు ఏర్పాటు గురించి గిరిజనులకు వివరించారు. **కురుపాం :** జగనన్న సురక్ష పథకంపై పంచాయతీ కార్యదర్శులకు, ప్రజాప్రతినిధులకు, వైద్య సిబ్బందికి అవగాహన ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి బి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ వివి శివరామప్ప ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్షపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం గూర్చి ప్రతి ఇంటికి వెళ్లి పథకం ఆవశ్యకతను వివరించాలన్నారు. ఎంపిపి శెట్టి పద్మావతి మాట్లాడుతూ వైద్య సిబ్బంది, వాలంటీర్లు ప్రతి ఒక్క వ్యక్తి వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ నోడల్ అధికార్ డాక్టర్ ఎం,వినోద్ కుమార్, డిటిఎ సాంబమూర్తి, జెడ్‌పిటిసి జి.సుజాత, జిల్లా కోప్సన్ సభ్యులు షేక్ నిషార్, వైసిపి గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, వైస్ ఎంపిపిలు అన్నాజీరావు, రంగారావు, అయ్యరకల కార్పొరేషన్ డైరెక్టర్ జి.విజయచంద్రశేఖర్, మండల కన్వీనర్ ఐ.గౌరీ శంకర్, ఎంపిటిసి సభ్యులు వి.బంగారు నాయుడు, టీవీఎస్ స్వామియోజులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్‌ఒ జగన్నాథరావు





సాలూరు : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్; సీతానగరం : సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎంపిడిఒ, తహశీల్దార్

రోడ్ల పనులు పూర్తి చేయాలి

మండల సమావేశంలో సర్పంచుల ఆందోళన

ప్రజాశక్తి - సీతంపేట

అర్థాంతరంగా నిలిచిన రహదారులను పూర్తి చేయాలని సర్పంచులు ధ్వజమెత్తారు. మండల సర్వసభ్య సమావేశం స్థానిక వైటిసిలో ఎంపిపి బి.ఆదినారాయణ అధ్యక్షన శుక్రవారం నిర్వహించారు. అర్ధాంతంగా నిలిచిపోయిన రహదారుల పనులను వెంటనే పూర్తి చేయాలని సర్పంచ్ సుందరమ్మ, మిగిలిన సర్పంచులు అధికారులను నిలదీశారు. వెలుగు చేసిన కార్యక్రమాలు చెప్పడంలేదని ఎంపిపి ఆదినారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములకు మ్యూటేషన్ చేయాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు అందటం లేదని ఎంపిటిసి సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు. రోడ్డుకి ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయాలని జెడ్‌పిటిసి ఎస్.లక్ష్మి ఫిర్యాదు చేశారు. హౌసింగ్ బిల్లులు చెల్లించాలని సభ్యులు అడిగారు. రామానగరంలో శిథిలావస్థలో ఉన్న స్తంభాలు మార్చాలని సర్పంచ్ సుందరమ్మ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రాప్ నమోదు పూర్తి చేయాలని ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాల పనులు పూర్తి చేయాలని ఎంపిపి అధికారులను ఆదేశించారు ఎంపిడిఒ కొండపల్లి సత్యం మాట్లాడుతూ కొత్తగా మండలానికి 410 పెన్షన్లు పంపిణీ చేశామని తెలిపారు. సమావేశంలో ఎఎంసి చైర్మన్ హెచ్.మోహన్‌రావు, వైస్ ఎంపిపి ప్రతినిధి ఎం.రామారావు, సిడిపిఒ రంగలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ విజయ పార్వతి, డిఇ కృష్ణకుమార్, పలువురు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఐదు రోజుల్లో రోడ్డు బాగు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - కొమరాడ

ఐదు రోజుల్లో అంత రాష్ట్ర రహదారి మార్గంలో పెద్ద పెద్ద గోతులు వద్ద మరమ్మతులు పనులు చేపట్టాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి అన్నారు. శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంతర్ రాష్ట్ర రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్వతీపురం నుండి కొమరాడ మీదుగా కూనేరు నుంచి మూడు రాష్ట్రాలకు వెళ్లే అంతరాష్ట్ర రహదారిపై కోటిపాం, కొమరాడ నాలుగు చోట్ల ఉన్న పెద్ద పెద్ద గోతులను కప్పి వాహనదారులను, ప్రయాణికులను కాపాడాలని కోరారు. ఈ గోతుల్లో అనేక మంది పడి ప్రమాదాలకు గురై క్షతగాత్రులవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. అలాగే స్థానిక జూనియర్ కాలేజ్ సెంటర్ వద్ద, బంగారంపేట వద్ద గల పెద్ద గొయ్యలను వెంటనే కప్పలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కంబరలో ఫ్యామిలీ డాక్టర్

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని కంబరలో శుక్రవారం 104 ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పిజఉమామహేశ్వరి గర్భిణీలకు, మధుమేహ, రక్తపోటు, జ్వర పీడితులకు వైద్య తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం హేమ, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డుపక్కనున్న పిచ్చిమొక్కలను తొలగిస్తున్న ఎస్ఐ ఫక్రుద్దీన్

పిచ్చి మొక్కలు తొలగింపు

ప్రజాశక్తి - పాచిపెంట

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా శుక్రవారం స్థానిక ఎస్సై ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో పాచిపెంట నుండి పి కోనవలస వెళ్లే దారిలో పోతులగెడ్డ సమీపంలో రోడ్డు మలుపుల వద్ద ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డుకు ఇరువైపులా దట్టంగా ఉన్న పిచ్చి మొక్కలను బ్లేడు ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. దీంతో వాహనచోదకులు పోలీసులకు అభినందనలు తెలిపారు.

పేదలకు సాయం అభినందనీయం

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పేదలకు, వృద్ధులకు, విద్యార్థులకు వద్ద మిత్ర కోఆర్డినేటర్, హెడ్ కానిస్టేబుల్ కె. .కష్ణమూర్తి చేస్తున్న సహాయం అభినందనీయమని సంస్కృత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. ఇంజనీరింగ్స్‌డే, అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సంస్కృత ఉన్నత పాఠశాలలో చదువుతున్న 30 మంది పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దేశ నాయకుల చరిత్ర పుస్తకాలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.హేమసుందర్‌రావు ఆధ్వర్యంలో కృష్ణమూర్తి అందజేశారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు చీరలు, స్టీల్ గ్లాసులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన నిర్వాహకులకు చీర, గ్లాసు అందజేస్తున్న కృష్ణమూర్తి, హెచ్‌ఎం

పిహెచ్‌సిలో డిఐఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - గరుగుబిల్లి



వైద్యసేవలపై సిబ్బందితో మాట్లాడుతున్న డిఐఒ జగన్మోహనరావు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు శుక్రవారం సాయంత్రం తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు పరిశీలించి ఏ విధమైన వైద్య సేవలు అందిస్తున్నారు, రాత్రి సమయాల్లో ఏ విధమైన అత్యవసర చికిత్స అవసరమైన కేసులు నమోదవుతున్నాయి, అందుకు అవసరమైన మందులు తదితర అవసరమైన వివరాలపై సిబ్బందిని ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సికి చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వారి అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఎటువంటి చికిత్స వైద్య సిబ్బంది అందజేశారో పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో పాముకాటు కు గురైన వారు, తీవ్రమైన జ్వరాలతో ఉన్నవారు ఆసుపత్రికి వచ్చే అవకాశం ఉన్నందున రాత్రి వేళల్లో సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఆరోగ్య కార్యాలయ డెమో వై .యోగీశ్వరరెడ్డి, సూపర్ వైజర్ జయగౌడ్ ఉన్నారు.

మున్సిపల్ ఆర్‌ఒ రమేష్ మృతి

ఉద్యోగులు, పాలకవర్గ సభ్యుల సంతాపం

ప్రజాశక్తి - సాలూరు

మున్సిపల్ ఆర్వో టి.రమేష్ గురువారం తెల్లవారుజామున 4గంటలకు మృతి చెందారు. వారం రోజుల క్రితం విజయనగరంలో తన ఇంట్లో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆర్వో రమేష్ ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. భార్య కూడా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఏడాది క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడ్డారు.

పాలకవర్గ సభ్యులు, ఉద్యోగుల సంతాపం

మున్సిపల్ ఆర్వో రమేష్ మృతికి సంతాప సూచకంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, కౌన్సిలర్లు గిరిరఘు, రాపాక మాధవరావు, ఇంఛార్జి కమిషనర్ సూరి నాయుడు, మేనేజర్ రాఘవాచార్యులు, ఆర్ఐ అహ్మద్, శానిటేషన్ అధికారి ఫకీర్ రాజు, వార్డు, సచివాలయం ఉద్యోగులు నివాళులర్పించారు.

జిసిసి గోదాముల పరిశీలన

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

స్థానిక గిరిజన సహకార సంస్థ గోదామును ఇంటర్నల్ ఆడిటర్ ఎన్.ఎం నాయుడు శుక్రవారం పరిశీలించారు. జిసిసి పరిధిలో నిర్వహిస్తున్న డిఆర్ఎస్ గోదాము, పెట్రోల్ బంకు, గ్యాస్ గోదాము, ఎంఎల్ ఎస్ గోదాము తనిఖీ చేశారు.

25 న నీలగిరి చెట్లు వేలం

సీతంపేట : స్థానిక ఐటిడిఏ సమీపంలో ఉన్న గిరిజన బాలుర గురుకుల కళాశాల ప్రాంగణంలో ఈనెల 25న నీలగిరి చెట్లు వేలం వేయనున్నట్లు ప్రిన్సిపల్ బి.నాగభూషణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13 నీలగిరి చెట్లు నేలకు ఒరిగి ఉన్నాయని, ఆసక్తి గల వేలంపాటలో పాల్గొనవచ్చని అన్నారు.

నాణ్యతలేని పశుదాణా అమ్మితే కఠిన చర్యలు

కురుపాం : నాణ్యతలేని పశుదాణా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ బి.గణపతిరావు అన్నారు. శుక్రవారం స్థానిక గ్రోమోర్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి దాణా బస్తాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపులో అమ్మకానికి సిద్ధంగా ఉన్న దాణా బస్తాలుపై ఉన్న మోతదు ప్రకారం ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, పాస్పరస్, తేమ శాతం ఉన్నది లేనిదీ తెలుసుకొనేందుకు నమూనాలు సేకరించి విశాఖపట్నంలోని ప్రయోగ శాలకు పంపుతామన్నారు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా విక్రయదారులు నాణ్యత లేని పశు దాణా అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి లక్షణరావు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి నగేష్‌రెడ్డి

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి - కురుపాం

స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులకు జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జి.నగేష్ రెడ్డి శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈనెల 11నుండి 30 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహించగా 10 మంది విద్యార్థులకు దృష్టి దోషం ఉన్నట్లు గుర్తించి వారికి కళ్ల జోళ్లకు సిఫారసు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఎంఎల్‌హెచ్‌పి ప్రత్యూష, కంటి వైద్య సహాయకులు శైలజ, ఆరోగ్య కార్యకర్త జగన్ మోహిని, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుమందు పిచికారీలో జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి - పాచిపెంట

రైతులు పురుగుల మందులు పిచికారి చేసినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, లేకుంటే విష ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని అమ్మవలసలో డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమంలో మాట్లాడుతూ పురుగుమందులు విష ప్రభావం ఒక్కో పురుగుమందుకు ఒక్కో రకంగా ఉంటుందన్నారు. ఎరుపు, పసుపు రంగులు కలిగిన పురుగుల మందులు అత్యంత విషపూరితమని వీటిని పిచికారీ చేసేటప్పుడు సరైన అయిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పత్తి చేనును పరిశీలించి మిత్ర, చిత్రపురుగులను గుర్తించారు. వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం ఉచితంగా రక్షక వస్త్రాన్ని రైతులకు అందించారు. కార్యక్రమంలో విఎఎ మోహన్‌కృష్ణ ప్రకృతి సేద్య క్లస్టర్ సిఆర్‌పి యశోదమ్మ, సిఆర్‌పి తిరుపతి నాయుడు, ఐసిఆర్‌పి విజయ్, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

సీతంపేట : మండలంలోని పులిపుట్టి పంచాయతీ, సుందరయ్యాగూడలో వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో పత్తి పంటలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ అబ్బాయి రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు పత్తి నాన్ బీట్ వేసినట్లు అయితే భూమి ఆరోగ్యం బాగుండి రైతు ఖర్చు తగ్గి, ఆరోగ్యం, ఆదాయం పెరుగుతుందన్నారు. యూరియా, డిఏపి బదులు ఘన, ద్రవజీవామృతాలు ఉపయోగించాలని, పురుగు మందులు బదులుగా నీమాస్త్రం, పంచ పత్ర కాషాయం ఉపయోగించాలని తెలిపారు. పత్తి పంటలో అంతర్ పంటలుగా కంది, జొన్న, గట్లుపై కూరగాయలు వేచి ఆదాయం పొందవచ్చని అవగాహన కల్పించారు. దీంతో పాటు పత్తి పంట కంటే చిరు ధాన్యలు వేసి మంచి ఆహారం, ఆరోగ్యం, ఆదాయం పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో పులిపుట్టి, సుందరయ్యాగూడ, కొత్తూరు గ్రామాలకు చెందిన రైతులు వెలుగు అసోసియేషన్ నుంచి పి.నాగేశ్వరావు, బి.వెన్నెల, వసంత, పార్వతి, ఉమా లావణ్య తదితరులు పాల్గొన్నారు.



సీతంపేట : ప్రకృతి వ్యవసాయం అవగాహన కల్పిస్తున్న రిసోర్స్‌పర్సన్ అబ్బాయిరెడ్డి